క్లుప్తంగా

దుస్తులు పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మిర్యాలగూడలోని సుప్రియ వస్త్ర దుకాణం నిర్వాహకుడు అల్లాని సతీష్ సౌజన్యంతో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు రూ.15 వేల విలువ గల దుస్తులను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్‌రావు, సభ్యులు విశ్వనాథ్, రావిరాల శౌరి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలు, జానయ్య, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు విద్యార్థి ఎంపిక



క్షత్రజ్ఞరత్నంను అభినందిస్తున్న డీఈఓ అశోక్, తదితరులు

కోదాడ : సూర్యాపేటలోని బాలభవన్‌లో గురువారం పునరుత్పాదక శక్తి వనరులపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కోదాడ తేజ విద్యాలయం విద్యార్థి ఏ.క్షత్రజ్ఞరత్నం ప్రథమ స్థానంలో నిలిచింది. డిసెంబర్ 2న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థి జిల్లా తరుపున పాల్గొననుంది. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినిని జిల్లా విద్యాశాఖాధికారి ఏ.అశోక్, సెక్టోరియల్ అధికారి జనార్దన్ అభినందించి ట్రోఫీ అందజేశారు. క్షత్రజ్ఞరత్నంను జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ ఉస్తెల సోమిరెడ్డి కూడా అభినందించారు.

రైతు పండుగ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరించిన అధికారులు, రైతులు

హుజూర్‌నగర్ : మహబూబ్‌నగర్‌లో వ్యవసాయ, అనుబంధ శాఖలు, సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే రైతు పండుగను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి కె.శ్రీధర్ కోరారు. గురువారం ఏఎంసీ కార్యాలయంలో రైతు పండుగ పోస్టర్‌ను రైతులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 30వరకు నిర్వహించే రైతు పండుగలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి వ్యవసాయ విధానాలు, వివిధ పంటల ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎంపగని, సూపర్‌వైజర్లు ప్రతాప్, మోహన్, నవీన్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన



అన్నప్రాసన నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 4వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, స్థానిక కౌన్సిలర్ బాషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ, మైనార్టీ నాయకులు జానీపాషా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంట మార్పిడి విధానాన్ని పాటించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

గరిడేపల్లి : హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు గురువారం మండలంలోని కీతవారిగూడెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు తెలుసుకొని గ్రామ పటం ప్రదర్శించి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. పంటలో చీడపీడల నివారణకు అనుసరించాల్సిన అంశాలను వివరించారు. ప్రతి సీజన్‌లో ఒకే పంట పండిస్తే భూసారం తగ్గి, చీడ పీడలు వ్యాప్తి చెంది దిగుబడులు తగ్గుతున్నాయని, పంట మార్పిడి విధానాన్ని పాటించాలన్నారు. పూర్ణిమ, అరుణ, సుజాత, పుష్ప, సందీప్, శ్రీనివాసరావు, పుల్లయ్య, నరసింహారావు, వినోద్, బుచ్చయ్య, వీరనారాయణ, చంద్రారెడ్డి, వ్యవసాయ విద్యార్థినులు హర్షిణి, అర్చన, జ్యోష్న, అనూష, రమ్యశ్రీ, జాస్మిత, జావలి తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో ఉద్రిక్తత!

- ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు వివాదాస్పదం
- తొలగించాలని ఓ వర్గం.. అక్కడే ఉంచాలని పట్టుపట్టిన మరో వర్గం
- హనుమంతుడికి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకుల పూజలు
- ఇరువర్గాలతో చర్చలు జరిపి విఫలమైన పోలీసులు



విగ్రహం తొలగించవద్దని నినాదాలు చేస్తున్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్ నాయకులు



మహాకూటమి సభ్యులతో మాట్లాడుతున్న పోలీసులు, అధికారులు

చిలుకూరు : మండలంలోని రామాపురంలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలోని కోదాడకు వెళ్లే రోడ్డుపై బుధవారం తెల్లవారుజామున రాత్రికి రాత్రే ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. అయితే గ్రామంలోని మహాకూటమిలో వర్గ విభేదాలు నెలకొన్నాయి. దీంతో విగ్రహం ఏర్పాటు చేసింది ఓ వర్గానికి చెందిన వారేనని ఆరోపిస్తూ మరో వర్గం వారు చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, చిలుకూరు ఎస్‌ఐ సురభి రాంబాబుగౌడ్, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు గ్రామానికి చెరుకొని హనుమంతుడి విగ్రహం తొలగింపుపై గ్రామ పెద్దలు, మహాకూటమి నాయకులతో మాట్లాడారు. విగ్రహం అక్కడ నుంచి తొలగించడానికి వీలు లేదని మహా కూటమిలోని ఓ వర్గం, విగ్రహాన్ని అక్కడ నుంచి తొలగించి గ్రామంలోని వేంకటేశ్వరరావు స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేయాలని మరో వర్గం పట్టుపట్టారు. ఇరు వర్గాలతో పోలీసులు చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయింది.

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకుల పూజలు

విగ్రహం తొలగింపు విషయమై ఒక ప్రక్క పోలీసులు.. మహాకూటమి నాయకులు, గ్రామ పెద్దలతో చర్చలు జరుపుతుండగా మరోపక్క ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేసిన ప్రదేశానికి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ, బజరంగ్‌దళ్, ధర్మ పరిరక్షణ సభ్యులు, ఆయ్యప్ప మాలధారులు, మహిళలు చేరుకొని ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు చేశారు. భజన కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రదేశంలో టెంట్ వేసేందుకు వారు ప్రయత్నించగా పోలీసులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. చివరకు వారు అక్కడ టెంట్ ఏర్పాటు చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. చేసేది ఏమి లేక పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పలువురు మాట్లాడుతూ ఆంజనేయస్వామి విగ్రహం అక్కడి నుంచి తొలగించడానికి వీలు లేదని, ఒక వేళ బలవంతంగా తొలగిస్తే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహాకూటమి సభ్యులు కీత వెంకటేశ్వర్లు, జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, వేమూరి నరసింహారావు, పాయిలి కోటేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు, గన్నా అశోక్, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ, భజరంగ్‌దళ్, ధర్మ పరిరక్షణ సభ్యులు యదా రమేష్, కనగాల నారాయణ, యశ్వంత్, నవీన్, సతీష్, ప్రసన్నకుమార్, నాగాచారి, మట్టయ్య, భవాని, అదెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు

నేరేడుచర్ల : ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంపై గురువారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద పింఛన్‌దారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ వద్ద పింఛన్ల కోసం పింఛన్‌దారులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది అవుతున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి నెల 5వ తేదీలోగా ఇవ్వాల్సిన పింఛన్లు 28వ తేదీ వచ్చినా ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కనకరాజు రాంబాబు, రామస్వామి, అంజమ్మ తదితరులు ఉన్నారు.

నేడు 'నేరేడుచర్ల'లో మంత్రి పర్యటన



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో నేరేడుచర్ల కాంగ్రెస్ నాయకులు

నేరేడుచర్ల : మండలంలో శుక్రవారం మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మంత్రిని కలిసి పలు అభివృద్ధి పనుల గురించి ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరేడుచర్ల నుంచి దూపాడు వరకు రూ.26 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.20 కోట్లతో గ్రామీణ రహదారులు, బీటీ రోడ్లు, రూ.11 కోట్లతో అమృత్ 2.0 పథకం కింద తాగు నీటి ట్యాంకుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, పాలకీడు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నాయకులు బెల్లంకొండ నర్సింహారావు తదితరులు ఉన్నారు.

గుంతలు పూడ్చాలని రాస్తారోకో



చౌటపల్లిలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని ఆయా గ్రామాల చెరువు కట్టల ఆధునీకరణ పేరుతో టిప్పర్లు, ట్రాక్టర్లు మట్టిని అడ్డగోలుగా తరలిస్తుండటంతో గ్రామాల్లోని రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని, వెంటనే గుంతలను పూడ్చాలని ప్రజలు కోరారు. ఈమేరకు గురువారం చౌటపల్లిలో మట్టి తరలిస్తున్న వాహనాలను గ్రామస్తులు అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. హుజూర్‌నగర్ –మఠంపల్లి రహదారిపై చౌటపల్లి వద్ద గుంతలు ఏర్పడి వచ్చిపోయే వాహనాలతో రహదారికి ఇరువైపులా ఉన్న గృహాలు, టిఫిన్ సెంటర్లు, దుకాణాల్లోకి దుమ్ముధూళి వస్తుండడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని తెలిపారు. దుమ్ము లేవకుండా నీటిని చల్లించాలని, గుంతలు పూడ్చాలని కోరారు.

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ తల్లాడ శ్రీనివాస్, తదితరులు

అనంతగిరి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. అనంతగిరి మండలంలోని అమీనాబాద్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు గురువారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. బహుమతులు అందించడంలో సహకరించిన అంబేద్కర్ యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ లింగారెడ్డి, హెచ్‌ఎం పందిరి సుజాత, ఉద్యోగ మిత్ర మండలి వ్యవస్థాపకుడు రామినేని సతీష్, ముత్తినేని కోటేశ్వరరావు, దేవపంగు రవి, ఉపాధ్యాయులు కడారు సైదులు, హరినాథ్, రజియాబేగం, శ్రీనివాసరావు, గఫ్ఫార్, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించడం అందరి బాధ్యత



హుజూర్‌నగర్ : ర్యాలీలో పాల్గొన్న పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుజూర్‌నగర్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అందరి బాధ్యత అని ఎస్‌ఐ ముత్తయ్య అన్నారు. సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్‌లో శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారుల స్వయంకృతాపరాధం వలనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. మైనర్ల డ్రైవింగ్‌పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అనంతరం హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు విద్యార్థులు గులాబీ పూలు అందించి హెల్మెట్ ధరించాలని కోరారు. ఏఎస్‌ఐ రమేష్, హెచ్‌ఎం పీవీ రమణారావు, ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

నేరేడుచర్ల : స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్లలో శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎస్‌ఐ రవీందర్‌నాయక్, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి మాట్లాడారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ చైర్మన్ శ్రీధర్, డీజీఎం సుధాకర్, ఆర్‌ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేందర్, డైరెక్టర్ నాగేందర్, ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ, విజయకృష్ణ, శ్రీవిద్య, నాగేశ్వర్‌రావు, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని వినతి

కోదాడ : కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక కోరారు. గురువారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్యశాలలో 16 మంది వైద్యులుండాల్సి ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారన్నారు. వైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. 100 పడకల వైద్యశాలగా మారుస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా కనీస పనులు మొదలు కాలేదని తెలిపారు. అనంతరం సమస్యలపై వైద్యశాల సూపరింటెండెంట్‌కు వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో చంద్రకళ, సంతోషి, సూరం రేణుక, జయమ్మ, లక్ష్మి, పద్మ, శ్యామల, రజాక్, రవి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అంజలిపురం గ్రామానికి చెందిన కుందూరు పాపిరెడ్డికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి, మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి కిషోర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ ముజ్మీర్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 60వేల సీఎం సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్‌కే చాంద్‌మియా గురువారం అందజేశారు. కార్యక్రమంలో షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

'కేజీబీవీల్లో ఉపాధ్యాయుల వెట్టిచాకిరీ'



మునగాల కస్తూరిబా పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

మేళ్లచెరువు : కేజీబీవీలలో ప్రభుత్వం ఉపాధ్యాయులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ఆరోపించారు. గురువారం మండలంలోని కేజీబీవీలో ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపి మాట్లాడారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని తెలిపారు. కార్యక్రమంలో హరిత, ప్రసన్న, విజయలక్ష్మి, జ్ఞానమంజరి, నాగమణి, లలితకుమారి, శ్రీలత, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి

మునగాల : కస్తూరిబా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.పాండురంగాచారి కోరారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఎదురుగా భోజన విరామ సమయంలో స్థానిక ఉపాధ్యాయులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వై.విక్రమ్‌రెడ్డి, కేజీబీవీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.విజయనిర్మల, పాఠశాల ప్రత్యేక అధికారి సునీతారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని క్యాంపు హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆహారం వండటానికి శుభ్రమైన నీటిని వినియోగించాలని, వంటగది, సామన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. మురుగు నీటిని బయటకు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు భోజనం చేసిన తరువాత ప్లేట్లు, చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మహబూబ్ జానీ, సత్యనారాయణ, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలి

గరిడేపల్లి : పశువైద్యాధికారుల సలహాలు పాటించి రైతులు పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని సర్వారం గ్రామంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన, గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపులో 80 గేదెలు, 120 దూడలకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు రవికుమార్, సురేష్, నరేష్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



మునగాలలో కొనుగోలు కేంద్రంలో కాంటాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

అనంతగిరి : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని అమీనాబాద్, ఖానాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ధాన్యాన్ని కాంటాలు వేసిన తర్వాత వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ కె.హిమబిందు, ఐకేపీ సిబ్బంది శైలజ ఉన్నారు.

మునగాల : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపీ కేంద్రంతో పాటు విజయరాఘవపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతు ఖాతాల్లో జమ అవుతుందన్నారు. సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ కూడా జమ అవుతుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఆర్‌ఐ ఎస్.రామారావు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సీహెచ్.సూర్యనారాయణ కోరారు. గురువారం మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యంలో తేమ శాతం 17 లోపు వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వి.సరిత, మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, ఆర్‌ఐ గోపాలకృష్ణ, ఏఈఓ రేణుక, సీఈఓ శ్రీనివాస్, రైతులు ఉన్నారు.



మోతె : మామిళ్లగూడెం ఐకెపీ కేంద్రంలో ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాదవ్

కొనుగోలు కేంద్రాలు పరిశీలన

మోతె : మండలంలోని నామవరం, మామిళ్లగూడెం గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మామిళ్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలైన సన్న రకం ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు. అనంతరం నామవరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. డేటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆపరేటర్లను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర, ఏఓ అరుణ, ఏఈఓలు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



కోదాడ : మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

కోదాడ : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు బీసీ నాయకులు కోరారు. గురువారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన బీసీ వర్గాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బీసీ వర్గాలు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారాసీతయ్య, ఈదుల కృష్ణయ్యయాదవ్, పాలూరి సత్యనారాయణ, కందుల కోటేశ్వరరావు, బంగారు నాగమణి, చింతాబాబు, ఏపూరి రాజు, చింతలపాటి శ్రీనివాసరావు, బాషబోయిన భాస్కర్, డాక్టర్ బ్రహ్మం, షమ్మి, బాగ్దాద్, మదీనామీరా, గంధం పాండు, సంగిశెట్టి గోపాల్, చిలక రమేష్, చలిగంటి రామారావు, సైదానాయక్ తదితరులు

నేరేడుచర్ల : పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు ధనుంజయనాయుడు, రాపోలు నవీన్, చిలకరాజు శ్రీను, జిలకర రామస్వామి, యల్లబోయిన సింహాద్రి, వెంకన్న, నాగార్జున, వెంకట్, భరత్, సంతోష్, అశోక్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 19వ శతాబ్దంలో భారత సమాజంలోని కులవ్యవస్థ, మూఢ విశ్వాసాలు, వితంతు వివాహాలు, దేవదాసి విధానం, స్త్రీల దుర్భరమైన జీవితాల పట్ల చలించిన మహాత్మాపూలే తొలి సాంఘిక సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాల : జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ రమేష్ దీనదయాళ్

సంక్షిప్త సమాచారం

వేతన అలవెన్సులు తక్షణమే పెంచాలి

హుజూర్‌నగర్ : రైస్ మిల్లు డ్రైవర్ల వేతన అలవెన్సులు తక్షణమే పెంచాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు శీతల రోషపతి కోరారు. గతంలో కార్మికులతో చేసుకున్న వేతన ఒప్పందం గత నెల 31న పూర్తి అయినందున తిరిగి ఒప్పందం చేసుకోవాలని గురువారం హుజూర్ నగర్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.లక్ష్మీనరసింహారావుకు రెండవ నోటీసు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకన్న, రామయ్య, శ్రీను, అంజయ్య, నాగయ్య, పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన సురేష్‌కు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన బుస్సా సురేష్ ఇటీవల వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా గురువారం నడిగూడెంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మొరిశెట్టి రమణారావు, దివ్వెల శ్రీనివాసరావు, భోనగిరి ఉపేందర్, గజ్జి అప్పారావు, కొండా వెంకన్న, కారంశెట్టి యుగేందర్, కొత్తూరి వెంకటేష్, ఎండీ.జలీల్‌పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నడిగూడెం : పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని కాగితరామచంద్రాపురంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో చేసిన ఉపాధి హామీ పనులకు బిల్లులు రాక గ్రామానికి చెందిన అనేక మంది కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. సమావేశంలో నాయకులు వేముల రాములు, ఎస్‌కే.జైలాన్, ఎస్‌కే.ఖాజామియా, చిలక పిల్లి వెంకన్న, సిక్కుల మదారు, పాల్గొన్నారు.

భద్రావతి భావన రుషి ఆలయంలో పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన భద్రావతి భావన రుషి ఆలయ 16 రోజుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, కలశపూజ, హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

హామీని అమలు చేయాలి

గరిడేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అంబటి భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.వెయ్యి ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులకు పెన్షన్ పథకాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, మహిళలు

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభకు మహిళలు అధికసంఖ్యలో తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ బాబురావు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో మహిళలతో కలిసి సింహగర్జన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇరిమియా, కళ్యాణ్, ఇమ్మానియేల్, ఏసురత్నం, దయాకర్, నరసింహారావు, నీలమ్మ, పద్మ, నిర్మల, సురేఖ, జ్ఞానమ్మ, మమత, కరుణమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.